

# మందరాజు & మందరాణి అవార్డ్స్

– కలశపూడి శ్రీనివాసరావు

**"నేడు మన తెలుగు వారందరికీ ఎంతో సుదినం. ఎందుకంటే... ఎందుకంటే... ఒబామా గారు మీ అందరికీ తెలుసు. మనందరికీ తెలుసు తెలుసు... ..."**

రోజ్ మాంట్ కన్వెన్షన్ సెంటర్‌లోని ఆడిటోరియంలో స్టేజ్ పైన ఉన్న మైకులో తెలుగు సంఘం కార్యక్రమాన్ని మొదలుపెడుతున్న ఎమ్.సి. అనబడే వ్యాఖ్యాత మాటలు నాలుగువైపులా మారుమ్రోగుతున్నాయి లౌడ్ స్పీకర్లలో.

"మీరు 'తెలుసు' సంఘం మనిషిలా ఉన్నారు. దిగిపోండి దిగిపోండి..." అతని మాటలని అడ్డుకొంటూ ప్రేక్షకుల్లో కూర్చొన్న ఒక వ్యక్తి తన చేతిలో పట్టుకున్న లౌడ్ స్పీకర్‌లో అరిచాడు. అతనితోపాటుగా మరికొంత మంది నిలబడి ఒకేసారి అరిచారు.

"కాదు కాదు... నేను మన గిలుసు సంఘం సభ్యుడినే... తెలుసు సంఘం వాళ్ల సమావేశాలు పక్క వీధిలో ఉన్న ఆడిటోరియంలో జరుగుతున్నాయి. వాళ్లకు నాకు పడదు వాళ్లమీద కేసు వేసిన వాళ్లలో ఒకడిని. కానీ అరగంట క్రితమే నాకు ఈ అవకాశం వచ్చింది. అందుకని ఆదరబాదరగా వ్రాసుకొచ్చిన స్పీచి ఇది. దయ చేసి క్షమించండి. క్షమించి దయచేయండి..."

పది శంఖాలు ఒక్కసారి ఊదిన శబ్దం ప్రేక్షకులలోనుండి వచ్చింది. కంప్యూటర్లలోని ధూళి దులపడానికి వాడే కంప్రెస్డ్ కేన్లకి శంఖాలు ఊదితే వచ్చే శబ్దంచేసే వాటిని అమర్చి గోల చేస్తున్నారు ప్రేక్షకులు.

ఎమ్ సి పరిచయం ఉపన్యాసంలా చేస్తున్నారు. ఆడిటోరియం వేలకొద్ది ప్రేక్షకులతో నిండిపోయింది. హాలు అంతా చీకటి. స్టేజీపై మాత్రం దేదీప్యమానమైన వెలుగు. స్టేజి ముత్యపుచిప్ప రంగులో మెరిసిపోతూ చూడకనుల పండుగైన అలంకరణతో తెలుగువారి సాంప్రదాయ చిహ్నాంతో అమెరికా ఖండంలో లేక్ మిషిగన్ తీరంలో చికాగో నగరంలోని ఆడిటోరియంలో తెలుగు తేజాల వెలుగు నలుదిక్కులా ప్రసరిస్తున్నది. ఒక్క ప్రేక్షకుల వదనాలపై తప్ప.

"ఈ రోజు సుదినం ఎందుకంటే" ఎమ్ సి ఎవరో తనని తరుముకొస్తున్నట్లు గబగబా పలికాడు. మళ్ళీ తాపీగా స్వరం మార్చి "ఒబామాగారు మన సంఘాన్ని గుర్తించారు. మనం ఈ ఆర్థిక సంక్షోభంలో ఇన్ని వేల మందితో తెలుగు మహాసభలు జరుపుకొంటున్నందుకు తెగ ఆనంద పడిపోయారు. ఇన్ని వేల మందిని చికాగో రప్పించి రెండురోజులలో మొత్తం పది మిలియన్ల డాలర్లు అంటే ఏభై కోట్ల రూపాయలు ఖర్చుచేయించి అమెరికా ఆర్థికంగా బాగుపడడానికి కృషిచేస్తున్నందుకు మన సంఘానికి అవార్డు ఇచ్చి సన్మానిస్తామన్నారు."

లాంగ్ లీవ్ గిలుస! లాంగ్ లీవ్ గిలుస!! "ప్రేక్షకుల అరుపులు

"మన సంఘం నిస్వార్థ నేతలు ఆ అవార్డు తాము తీసుకోకుండా త్యాగబుద్ధితో, నిస్వార్థ బుద్ధితో, మన సభలకు ఇన్ని వేల మంది క్రౌడ్ రప్పించే క్రౌడ్ పుల్లర్లైన మన తెలుగు సినీ తారలకే ఇది చెందాలని నిశ్చయించారు. అందుచేత మీరు ఏ ఏ సినీ తారల కోసం వచ్చారో మన సంఘంవారు సర్వేచేసి తెలుసుకున్నారు. ఈ సర్వేలో అత్యధిక ఓట్లు వచ్చిన సినీ తారలకు ఈ అవార్డు ఇవ్వడం జరుగుతుంది" అని ఆగి ఊపిరి పీల్చుకున్నాడు.

"తెలుగు రాని తెలుగు తారలకే మా ఓటు" అన్న నినాదం ఆడిటోరియంలో ఒక మూలనుండి పదే పదే వినిపించింది.

"నిశ్శబ్దం... నిశ్శబ్దం" మైక్‌లో చేసిన అభ్యర్థనకి నిజంగానే శబ్దం సద్దుమణిగింది.

"ఏభై మందికి పైగా వచ్చిన సినీ తారలలో సుమారు సగం మంది హీరోలు ఉన్నారు. మన..." ఎం సి మాట్లాడుతుంటే మధ్యలో

"హిమాన్ లాంటి హిందీ హీరోలు చాహియే" అన్న నినాదంతో

మనం ఈ ఆర్థిక సంక్షోభంలో ఇన్ని వేల మందితో తెలుగు మహాసభలు జరుపుకొంటున్నందుకు తెగ ఆనంద పడిపోయారు. ఇన్ని వేల మందిని చికాగో రప్పించి రెండురోజులలో మొత్తం పది మిలియన్ల డాలర్లు అంటే ఏభై కోట్ల రూపాయలు ఖర్చుచేయించి అమెరికా ఆర్థికంగా బాగుపడడానికి కృషిచేస్తున్నందుకు మన సంఘానికి అవార్డు ఇచ్చి సన్మానిస్తామన్నారు.

ఎంతోమంది స్త్రీలు లేచి నిలబడ్డారు.

స్టేజీమీద ఓ పొడవాటి ఎత్తయిన అమెరికన్ ప్రక్కన తెలుగు సంఘం కార్యవర్గం సభ్యులు నిలబడి ఉన్నారు.

"మన ఏకైక నాయకుడు"... ఎమ్ సీ ప్రెసిడెంట్ వైపు తిరిగి అని, తరవాత నోరు తిరగక మళ్ళీ కైకనా యికకు... కైకనాయికుడు" అంటూ పదే పదే అంటుంటే ప్రెసిడెంటు పరిగెత్తుకు వచ్చి ఎంసికి మంచి నీళ్ళు అందించి ఎమ్ సీని ప్రక్కకి తప్పించి మైక్‌లో

"మైడియర్ ఫ్రెండ్స్..."అని మొదలుపెట్టాడు. అంత లోనే-

"వియ్ వాంట్ స్టార్స్... వియ్ వాంట్ స్టార్స్"అన్న నినాదాలు ఆడిటోరియం మధ్యలోంచి ఒక్కసారిగా గాలిలోకి వచ్చాయి.

"మన కల్చరల్ సభలని ఇంత కల్చరల్‌గా, కండక్టే స్తున్న కమలకుమార్‌రావుగారే మన స్టారు." అని ఆగారు.

ఇంతలో కమలకుమార్ రావుగారు పరుగెత్తు కుంటూ మైక్ దగ్గరకు వచ్చారు. "అందరికి నమ స్కారం"అన్నారు ప్రెసిడెంటు మీదుగా వంగి మైక్‌లో

"మిమ్మల్ని తరవాత పరిచయం చేస్తాను మీరు ఆగండి"అన్నారు ప్రెసిడెంట్, హెడ్ మాష్టారు చిన్న మాష్టార్ని అదుపులో పెడుతున్న కంఠంతో.

"మన కల్చర్. మన భాష, మన సంస్కృతి, మన సంస్కృతం ఇవన్నీ మనం మనం ఒక్కటిగా ఉంటూ పెంచుకోడానికి. మనకి ఎంతో సహాయం చేస్తున్న మాజీ మంత్రిగారు మన శ్రేయోభిలాషి. ఎప్పుడు మనం ఫోను చేసినా తప్పక మాట్లాడే మిత్రుడు. ఎన్నా రైల బంధువు. మా బంధువు అయిన అపరాల పెద్దరా మయ్యగారు వచ్చి వేదిక మీద ఉన్నారు. ఒబామా గారు మనకి ఇస్తున్న గౌరవాన్ని వారు కన్నులారా చూసి మన దేశానికి వెళ్ళి మన తెలుగువాళ్ళకి మన గొప్పదనాన్ని చెప్పడానికి ప్రత్యేకంగా ఇక్కడకు వచ్చారు. ఓ రెండు మాటలతో మనందరిని ఆశీర్వదిం చమని వారిని కోరుతున్నాను."

"అమెరికా సోదర, సోదరీమణులారా" మాజీ మంత్రిగారు తన ఉపన్యాసం మొదలుపెట్టారు. "చికాగో అంటే ఏమిటి ఎంతో గొప్పది. చికాగో అంటే... మన వివేకానందుడు ఇచ్చిన చికాగో ఉప న్యాసం గుర్తుకొస్తుంది. చిరకాలం తెలుగువెలుగు ఇక్కడ నిలిపిన, నిలుపుతున్న, నిలపబోతున్న మన చికాగో సోదర సోదరీమణులు..."

"ఈ చికాకోపన్యాసం ఆపాలి. ఈ చికాకోపన్యాసం ఆపాలి" ప్రేక్షకుల మధ్యనుండి నినాదాలు.

"వియ్ వాంట్ స్టార్స్... వియ్ వాంట్ స్టార్స్" ఆడ మొగ గొంతులు ఆడిటోరియంలో అన్నివేపులనుండి మిన్నుముట్టాయి.

కల్చరల్ కమల్‌కుమార్‌గారు ముందుకొచ్చి మైక్‌లో "నిశ్శబ్దం... నిశ్శబ్దం ఇక స్టార్‌ల అవార్డుల గురించే మాట్లాడితే... గత రెండురోజులుగా వచ్చి ఉన్న మీ అందరి అభిప్రాయాన్ని ఓటుగా తీసుకొన్నాం. నోటి మాటనుండి డైరెక్ట్ టెక్స్ట్‌మెసేజ్ దాకా అన్ని విధాలా మీ అభిప్రాయాన్ని సేకరించాం. అత్యధిక ఓట్లు వచ్చిన వాళ్ళే మన టాప్ క్రౌడ్ పుల్లర్లు. మీరు క్రౌడ్ వారు క్రౌడ్ పుల్లర్లు. ఇప్పుడు అతి పెద్ద మొగ క్రౌడ్ పుల్లరుకి మన తెలుగు సాంప్రదాయం ప్రకారం "మంద రాజు"అన్న బిరుదుతో సత్కరిస్తాం. క్రౌడ్ అంటే మంద కదా! ఆహా! ఎంత చక్కగా అనువాదం చేశాం మనం? ఇప్పుడు అతి పెద్ద ఆడ క్రౌడ్ పుల్లరికి మన తెలుగు సాంప్రదాయం ప్రకారం "మందరాణి"అన్న బిరుదుతో సత్కరిస్తున్నాం. ఈ సత్కారాన్ని ఒబామా గారు వారి తరపున పంపిన శ్రీ బాబ్ హాంఫట్‌గారు అందిస్తారు. నిజానికి ఓబామాగారే స్వయంగా రావా ల్సింది. దానికి తగిన ఏర్పాట్లు మన తరపున అన్నీ చేసాం... కాని..."



"చికాగో అంటే ఏమిటి ఎంతో గొప్పది. చికాగో అంటే... మన వివే కానందుడు ఇచ్చిన చికాగో ఉప న్యాసం గుర్తుకొస్తుంది. చిరకాలం తెలుగువెలుగు ఇక్కడ నిలిపిన, నిలుపుతున్న, నిలపబోతున్న మన చికాగో సోదర సోదరీమణులు..."
"ఈ చికాకోపన్యాసం ఆపాలి. ఈ చికాకోపన్యాసం ఆపాలి" ప్రేక్షకుల మధ్యనుండి నినాదాలు.

"వియ్ వాంట్ ఓబామా, వియ్ వాంట్ ఓబామా" జనం లోనించి నినాదాలు.

క్షమించాలి. ఓబామాగారు ఈ సాయంత్రం రాలేక పోయారు.

"లేదు వచ్చారు. చికాగోలోనే ఉన్నారు..." ప్రేక్షకులు హాలు మారుమ్రోగిపోయేట్లు నినాదం చేసారు.

ప్రెసిడెంట్ పరిగెత్తుకుంటూ వచ్చి మైకు తీసుకొని వచ్చారు. "చికాగోకు వచ్చారు. వారు ఊర్లోనే ఉన్నారు. ఈ సాయంత్రం ఈ "మందరాణి" "మందరాజు" అవార్డులు ఇవ్వడానికి వస్తామని తెలియజేశారు. కాని వారు ఈమధ్య పాకిస్థాన్ డాన్ టీవి వాళ్లకిచ్చిన ఇంటర్వ్యూలో ఒక విషయం చెప్పి పప్పులో కాలేశారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు పాకిస్థాన్ వెళ్ళానని, తన పాకిస్థానీ స్నేహితుల తల్లులు తనకీ కీమా, పప్పు వండడం నేర్పారని చెప్పారు. అది విన్న ఆయన భార్య మిషెల్ ఓబామా ఆయన్ని ఇవాళా ఇంట్లో అలాంటి పప్పు వండమని పురమాయించా రట. అందువల్ల ఆయన చేసేదేమీ లేక రాలేకపోయి నందుకు చింతిస్తూ తన ప్రతినిధి అయిన శ్రీ బాబ్ హాంఫట్‌గార్ని పంపారు. ఓబామాగారు రాలేకపో వడం మన మందభాగ్యం. ఈ శ్రీ బాబ్ హాంఫట్‌గారు రావడం మనందరి మహా భాగ్యం.

"మందరాణి ఎవరు? మందరాజు ఎవరు?" అని ఆసక్తిగా కోరస్‌లో అరవడం మొదలుపెట్టారు. ఈ ఉప న్యాసాలు భరించలేని ప్రేక్షకులు చిన్నా పెద్దా అంతా-

"మీరు నిశ్శబ్దంగా ఉండకపోతే కర్టెన్ వేయించి మరీ అవార్డు ఫంక్షన్ జరిపించేస్తాం జాగ్రత్త". కల్చరల్ కమలకుమార్‌గారు ముందుకు వచ్చి మైక్‌లో అని వార్నింగ్ ఇచ్చారు.

అక్కడక్కడ శబ్దాలు వస్తున్నా మొత్తంమీద నిశ్శబ్దం అయింది ఆడిటోరియం.

"ఎంతమందో ఉన్నారు. అందరూ గొప్పవారే. ఎవరి కళ వారిది. అయినా మాకున్న లిమిటేషన్‌లవల్ల అందరిని ఎంచుకోలేం కాబట్టి ఒకేఒక్క "మందరాజు" ఒకే ఒక్క "మందరాణి" అవార్డుని మాత్రమే ఇప్పుడు ప్రకటిస్తున్నాం అని చెప్పి ఒక్కసారిగా 2009 ఎన్నారై మందరాజు మరెవరో కాదు మీకు ఎంతో పరిచయం ఉన్న మీ నూతన నటరత్న నూతన నటశేఖర, నూతన విశ్వవిఖ్యాత నటుడు... "హాలులో ఉన్న వందల మంది చప్పట్లతో, అరుపులతో కేకలవల్ల పేరు వినబడ లేదు. ఎంతోమంది లేచి కుర్చీలు ఎక్కి నిలుచోవ డంతో అప్పారావుకి స్టేజి మీదకి ఎవరు వచ్చారో కనప డలేదు. సద్దుమణుగుతున్నది కాని ఎవ్వరూ కుర్చీల మీద నుండి దిగలేదు. కొన్ని నిమిషాలలో ఆగిన చప్పట్ల మధ్య "నన్ను మీరంతా అభిమానంతో 2009 మందరాజుగా ఎన్నుకొన్నందుకు..." బహుశా ఎన్నికైన మందరాజు గొంతు అయ్యుంటుంది.

"మందరాణి రావాలి. మందరాణి రావాలి" అన్న తెలుగు, హిందీ అరుపులు ఆడిటోరియాన్ని మారుమో గించాయి.

"మన ప్రియ అభినేత్రి. యువకుల గుండెలలోని అగ్నిహోత్రి. హాట్, క్యూట్. మీ హార్టుబీట్ అయిన నటి... " ఆ నటి పేరు వినపడనంత ఎక్కువ చప్ప ట్లతో, ఈలలతో, అరుపులతో హాలు మరోమారు మ్రోగిపోయింది.

"మందరాజు ఎవరు", "మందరాణి ఎవరు" "మీకు తెల్స్తే నాకు చెప్పండి ప్లీజ్" "చెప్పండి ప్లీజ్... ప్లీజ్ చెప్పండి" అప్పారావు గట్టిగా అరిచాడు.

ఆ గోలలో ఒకరి మాట ఇంకొకరు వినిపించుకోవటం లేదు. బ్లాక్‌బెర్రీ, ఐపాడ్, పామ్‌పైలట్‌లలో గెలిచినవాళ్ల పేర్లకోసం గూగుల్ చేస్తున్నారు.

టెక్కలి సుధ పేరుగల అమ్మాయిని పెళ్లిచేసుకుని ఆ మర్నాడే ఆమెకు ఆరతి అగర్వాల్ అన్న ముద్దుపేరు పెట్టుకున్న పెళ్ళాన్ని పట్టి కుదిపి ఆర్తిగా అడిగాడు.

"ఇంకా త్వరగా తెలుసుకోవాలంటే ఏ తెలుగు టీవీ చానల్ ఆన్ చేసినా బ్రేకింగ్ న్యూస్‌లో తాటికాయలంత అక్షరాలతో కనిపిస్తుంటుంది. పదండి. ఇప్పుడు ఎలా తెలుస్తుంది? ఇంటికెళ్లగానే తెలుస్తుందిగాని" అనునయిస్తూ చెప్పింది. పరీక్ష ఫలితాలకోసం ఎదురుచూసే పిల్లాడిలా కొట్టుకుంటున్న గుండెతో మెల్లిగా అడుగులేస్తూ వెనక్కి తిరిగి ఆడిటోరియం వైపు చూస్తూ అదోలా ముందుకు కదిలాడు. "మందరాజు & మందరాణి అవార్డులు ఏర్పాటు చేయడంలో చురుకైన పాత్ర వహించి తెలుగువారి ఘన కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఇప్పటిదాకా ఏ తెలుగు అసోసియేషన్‌కి రానంత మంది మందని రప్పించి కార్యక్రమం జరిపించిన మన గిలుసు సంఘం అధ్యక్షుల వారికి 'సుప్రీం మంద' అవార్డుని బహుకరిస్తున్నాం".

అన్న మాటలు ఆడిటోరియంలో స్పీకర్లలోనుండి వినబడుతున్నాయి.

★